# బతుకమ్మ, దాండియా వేడుకలు



హైదరాబాద్ తార్నాక దక్షిణాది అక్టోబర్ 10:

----------------------------

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం కోఠి హైదరాబాద్‌లో సాంప్రదాయ దినోత్సవాన్ని బతుకమ్మ, దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణం లోని దర్బార్ హాల్ ఎదుట జరిగిన ఈ కార్యక్రమం సంప్రదాయాలు, రంగురంగుల అలంకరణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థినుల్లో ఐక్యత, సృజనాత్మకత, బృంద స్ఫూర్తిని పెంపొందించడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యమని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం తెలిపారు.



## చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో బతుకమ్మ సంబరాలు

❖ *సంప్రదాయ వస్త్రధారణతో ఫ్యాషన్ షో.. దాండియా నృత్యాలతో సందడి*



**దశ ఓయూ:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం సాంప్రదాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ, దాండియా వేడుకలతో విద్యార్థినులు సందడి చేశారు. వివిధ రకాల పూలతో రూపొందించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ వస్త్రధారణతో నిర్వహించిన ఫ్యాషన్ షో, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సంప్రదాయ ఆహార పదార్థాలు, మెహందీ స్టాళ్లను ఏర్పాటు చేశారు.

బతుకమ్మ పోటీల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు ప్రథమ బహుమతి లభించింది. ఎన్‌సీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు ద్వితీయ, పరీక్షల విభాగం తృతీయ బహుమతులు సాధించాయి. జన్యుశాస్త్రం, జీవసాంకేతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్ర విభాగాలు, వసతి గృహ బృందాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, డాక్టర్ జి. విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని తదితరులు పాల్గొన్నారు. విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## Colourful camaraderie



**Flower power:** Students dressed in traditional attire gather around colourful Bathukammas during a celebration of the floral festival at Koti Women's College in Hyderabad on Friday. PTI

# చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవం

**బతుకమ్మ, దాండియా వేడుకలతో సందడి.. సంప్రదాయ వస్త్రధారణ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణ..**



సికింద్రాబాద్, అక్టోబర్ 10 (మనం న్యూస్) కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం సాంప్రదాయ దినోత్సవాన్ని బతుకమ్మ, దాండియా వేడుకలతో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని దర్బార్ హాల్ ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు విద్యార్థినుల్లో ఐక్యత, సృజనాత్మకత, బృంద స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా వేడుకలు నిర్వహించారు.





**బతుకమ్మ పోటీల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు ప్రథమ బహుమతి..**

వివిధ రకాల పూలతో రూపొందించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీల్లో ఎన్ఎస్ఎస్ మూడో సంవత్సరం విద్యార్థినులు ప్రథమ, ఎన్సీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు ద్వితీయ, పరీక్షల విభాగం తృతీయ బహుమతులు సాధించారు. జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ, రసాయన శాస్త్రం, గణిత శాస్త్ర విభాగాలు, హాస్టల్ బృందాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంప్రదాయ వస్త్రధారణ ఫ్యాషన్ షో, దాండియా నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ వంటకాల ఆహార స్టాళ్లు, మెహందీ స్టాళ్లు సందడి చేశాయి.

**సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం..**

వీసీ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, ఓఎస్డీ డాక్టర్ జి. విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఇన్చార్జి డైరెక్టర్ డాక్టర్ కె.ఎస్.ఎన్. జ్యోతి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. విద్యతోపాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

మనం https://www.manamepaper.com/clip/322068
Hyderabad 11-10-2026

# సాక్షి



బతుకమ్మతో సూర్య ధనుంజయ్

# ప్రకృతికి, స్త్రీ శక్తికి ప్రతిరూపం.. బతుకమ్మ

**● చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సూర్యాధనుంజయ్**

రామగిరి(నల్లగొండ) : బతుకమ్మ అంటే కేవలం పూలను పేర్చి ఆడుకునే పండుగ కాదు. అది ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, స్త్రీల సృజనాత్మకతకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక. బతుకమ్మ వెనుక ప్రకృతి ఆరాధనతో పాటు సామాజిక, సాంస్కృతిక అంతరార్థాలు కూడా ఉన్నాయని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సూర్యాధనుంజయ్ అభిప్రాయపడుతున్నారు. ఒక గొప్ప సాంస్కృతిక సమ్మేళన ఉత్సవమైన బతుకమ్మ బతుకమ్మ పండుగ గురించి ఆమె మాటల్లోనే..

తన మనుగడకు ఆధారమైన ప్రకృతిని మనిషి తొలుత భయంతోనూ, అనంతరం భక్తితోనూ ఆరాధించాడు. చెరువులు, పొలాలు, పంటచేలు, అడవులు, చెట్లు, కొండలు, గుట్టలు, నివాస ప్రాంతాల రక్షణ కోసం గ్రామదేవతలను కొలవడం, వాటి పేరిట ఉత్సవాలు నిర్వహించడం ప్రజల జీవన సంప్రదాయాల్లో భాగంగా మారింది. ఈ ఆచారాలు సామాజిక పరిణామ క్రమంలో వివిధ రూపాలను సంతరించుకున్నాయి. వివిధ రకాల పూలను సేకరించి, వాటిని అందంగా పేర్చి బతుకమ్మను రూపొందించడం ప్రకృతి వైవిధ్యాన్ని గౌరవించే సంప్రదాయం.

## ప్రకృతికి, స్త్రీకి అవినాభావ సంబంధం..

బతుకమ్మ పండుగలో స్త్రీకి, ప్రకృతికి మధ్య ఉన్న విడదీయలేని సంబంధం స్పష్టంగా కనిపిస్తుంది. పూలను పేర్చడం, వాటికి ప్రత్యేకమైన ఆకృతిని ఇవ్వడం, పాటలు పాడుతూ సమూహంగా ఆడుకోవడం వంటి ప్రతి అంశంలో మహిళల సృజనాత్మకత కనిపిస్తుంది. గౌరీదేవిని శక్తిస్వరూపిణిగా భావించి ఆరాధించే ఈ సంప్రదాయంలో స్త్రీ శక్తికి ప్రాధాన్యం కనిపిస్తుంది. బతుకమ్మ ప్రధానంగా మహిళల పండుగ అయినప్పటికీ, దాని నిర్వహణలో కుటుంబ సభ్యులందరి భాగస్వామ్యం కనిపిస్తుంది. పురుషులు సైతం బతుకమ్మలను పేర్చడంలో సహకరించడం ఈ పండుగలోని సామూహిక స్వభావాన్ని తెలియజేస్తుంది.

## పాటల్లో పలికే మహిళల జీవితం..

రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చడం ఎంత సృజనాత్మకమైన ప్రక్రియో, వాటి చుట్టూ చేరి పాటలు పాడటం కూడా అంతే ప్రత్యేకమైన అనుభవం. బతుకమ్మ పాటలు వినోదం కోసం పాడే పాటలు కావు. మహిళలు తమ సంతోషాలను పంచుకోవడంతో పాటు, జీవితంలోని బాధలను, ఆవేదనలను పాటల రూపంలో వ్యక్తం చేస్తారు. స్త్రీల అనుభవాలను, వారి సామాజిక ఉనికిని అర్థం చేసుకోవడానికి బతుకమ్మ పాటలు ఆధారాలుగా నిలుస్తాయి.



## తెలంగాణ ఉద్యమ స్వరం..

తెలంగాణ భాష, సాంస్కృతిక అస్తిత్వాన్ని అర్థం చేసుకోవడంలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. తెలంగాణ ప్రజలు తమ భాషను, కళలను, జానపద సంప్రదాయాలను తిరిగి గుర్తించుకునే ప్రక్రియకు ఊతమిచ్చింది. తెలంగాణ ప్రత్యే రాష్ట్ర ఉద్యమ కాలంలో బతుకమ్మ పాటలు ప్రజల ఆకాంక్షలకు స్వరాన్నిచ్చాయి. ప్రాంతీయ అస్తిత్వాన్ని చాటి చెప్పడంలో, ప్రజలను ఒక సాంస్కృతిక వేదికపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించాయి. ఒక ప్రాంతపు పండుగ ప్రజల భాష, సంస్కృతి, ఆత్మగౌరవంతో ఎంతగా ముడిపడి ఉంటుందో బతుకమ్మ చరిత్ర స్పష్టం చేస్తుంది. ప్రకృతిని ప్రేమించడం, మహిళలను గౌరవించడం, సామూహిక జీవనాన్ని బలోపేతం చేయడం ఈ పండుగలో అంతర్లీనంగా ఉన్నాయి.

# వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**తార్నాక,అక్టోబర్ 10 (ప్రజావాక్యం ప్రతినిధి):** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, కోఠి, హైదరాబాద్‌లో శుక్రవారం సాంప్రదాయ దినోత్సవాన్ని బతుకమ్మ, దాండియా వేడుకలతో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని దర్బార్ హాల్ ఎదుట జరిగిన ఈ కార్యక్రమం సంప్రదాయాలు, రంగురంగుల అలంకరణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థినుల్లో ఐక్యత, సృజనాత్మకత, బృంద స్ఫూర్తిని పెంపొందించడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం,ఉపకులపతి కార్యాలయ ప్రత్యేకాధికారి డాక్టర్ జి. విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ కె.ఎస్.ఎన్. జ్యోతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, వివిధ విభాగాల విద్యార్థినులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

**బతుకమ్మ పోటీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు ప్రథమ బహుమతి**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. వివిధ రకాల పూలతో విద్యార్థినులు రూపొందించిన అందమైన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.బతుకమ్మ పోటీలో ఎన్ఎస్ఎస్ మూడవ సంవత్సరం విద్యార్థినులు ప్రథమ బహుమతి సాధించగా, ఎన్‌సీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు ద్వితీయ బహుమతి పొందారు. పరీక్షల విభాగం తృతీయ బహుమతిని గెలుచుకుంది. జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ విభాగం, రసాయన శాస్త్ర విభాగం, గణిత శాస్త్ర విభాగం, హాస్టల్ బృందాలకు నాలుగు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విజేతలకు నగదు బహుమతులను ప్రదానం చేశారు.

**సంప్రదాయ వస్త్రధారణ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణ**

విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయ దుస్తుల వైవిధ్యాన్ని చాటిచెప్పారు. నిర్వహించిన సంప్రదాయ వస్త్రధారణ ఫ్యాషన్ షో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆధునికతను స్వీకరిస్తూనే మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

**దాండియా నృత్యాలు, సంప్రదాయ ఆహార స్టాళ్లు సందడి**

సాయంత్రం నిర్వహించిన దాండియా నృత్యాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థినుల్లోని కళాత్మక ప్రతిభకు, ఆత్మవిశ్వాసానికి వేదికగా నిలిచాయి. వందలాది మంది విద్యార్థినులు పాల్గొనడంతో వేడుకలు మరింత ఉత్సాహభరితంగా సాగాయి.విద్యార్థులు, సిబ్బంది ఏర్పాటు చేసిన సంప్రదాయ ఆహార పదార్థాల స్టాళ్లు తెలంగాణ ప్రాంతీయ వంటకాల ప్రత్యేకతను చాటిచెప్పాయి. విద్యార్థినులు నిర్వహించిన మెహందీ స్టాళ్లు కూడా సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలు విద్యార్థినుల్లో సృజనాత్మకత, నిర్వహణా నైపుణ్యాలు, బృందంగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడ్డాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు మాట్లాడుతూ, విద్యార్థినుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి వేడుకలు విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు.సాంప్రదాయ దినోత్సవం, బతుకమ్మ, దాండియా వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, సృజనాత్మకతతో కూడిన ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.

నవదిశ
తెలుగు దినపత్రిక

# కోఠి ఉమెన్స్‌లో బతుకమ్మ సంబరాలు



**నవదిశ, తెలంగాణ బ్యూరో:** కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గురువారం బతుకమ్మ ఉత్సవాలు ఉత్సాహభరితంగా సాగాయి. యూనివర్సిటీ విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి దర్బార్ హాల్ ముందు సంబురంగా ఆడారు. డీజే హోరులో దాండియా పాటలు పాడారు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించడానికి, విద్యార్థినుల్లో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ వేడుకలు దోహదపడతాయని వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం తెలిపారు. ఈ వేడుకలు నాయకత్వ లక్షణాలు, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని దంచనా వేశారు. తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ఈ వేడుకలు మరింత స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు

**ఎన్ఎస్ఎస్‌కు ప్రథమ స్థానం**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారు. బతుకమ్మ పోటీలో ఎన్ఎస్ఎస్ మూడో సంవత్సరం విద్యార్థినులు ప్రథమ బహుమతి సాధించారు. ఎన్సీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులకు ద్వితీయ బహుమతి, పరీక్షల విభాగానికి తృతీయ బహుమతి లభించాయి. జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ, రసాయన శాస్త్రం, గణిత శాస్త్ర విభాగాలు, హాస్టల్ బృందాలకు నాలుగు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణతో వచ్చి...దర్బార్ హాల్ ముందు సంబురంగా ఆడారు. డీజే హోరులో దాండియా నృత్యం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంప్రదాయ వస్త్రధారణ ఫ్యాషన్ షో హైలెట్‌గా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లోక పావని, డాక్టర్ కె.ఎస్.ఎన్. జ్యోతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ



సుల్తాన్‌బజార్ : వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంలో బతుకమ్మ, దాం డియా వేడుకలను సంప్రదాయ దినోత్స వంగా నిర్వహించారు. శనివారం ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా వర్సిటీ ప్రాంగ ణంలోని దర్బార్ హాల్ వద్ద బతుకమ్మలకు వర్సిటీ వీసీ ప్రొ. సూర్య ధనుంజయ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. వర్సిటీలో నిర్వహించిన బతుకమ్మ పోటీలలో ఎన్ఎస్ ఎస్ మూడో సంవత్సరం విద్యార్థినులు ప్రథమ బహుమతి, ఎన్‌సీసీ మొదటి సంవ త్సరం విద్యార్థినులు ద్వితీయ బహుమతి, పరీ క్షల విభాగం తృతీయ బహుమతులను సాధిం చారని ఆమె అన్నారు. జెనెటిక్స్ అండ్ బయో టెక్నాలజీ విభాగం,రసాయన శాస్త్ర,గణిత శాస్త్ర విభాగాలకు, హాస్టల్ బృందాలకు నాలుగు ప్రోత్సాహక బహుమతులను అందజేసి విజే తలకు నగదు బహుమతులను ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం,వీసీ ఓఎస్‌డీ డాక్టర్ జి విజయలక్ష్మి,ప్రిన్సిపా ల్ డాక్టర్ లోకపావని,సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జి డైరెక్టర్ కె.ఎస్.ఎన్. జ్యోతితో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



గౌలిపుర ఎస్సార్టీ కాలనీలో ఎంగిలిపువ్వ బతుకమ్మ ఆటపాటలతో అలరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ముప్పిడి శోభ సీతారాంరెడ్డి బృందం – చాంద్రాయణగుట్ట



## ఎంగిలిపూల బతుకమ్మ

